


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 63 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 06 శనివారం డిసెంబర్2025




2

# 'హక్కి పిక్కీ' ఆయిల్ మాయాజాలం

- మీ జుట్టు పెరగదు వాళ్ళ బ్యాంక్ బ్యాలెన్స్ మాత్రం పెరుగుతుంది
- సోషల్ మీడియా సాక్షిగా అమాయకుల జేబులకు చిల్లులు
- సహజసిద్ధం అంటూ నకిలీ నూనెల దందా
- డబ్బుల కోసం ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై చర్యలేవి?

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్ /హైదరాబాద్ :

సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు.. "మా ఆయిల్ వాడండి, మీ జుట్టు కొండలా పెరుగుతుంది", "ఆదివాసీల అద్భుత సృష్టి", "హక్కి పిక్కీ హెర్బల్ ఆయిల్" అంటూ రీల్స్, యాడ్స్ కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. జుట్టు రాలిపోవడంతో బాధపడుతున్న సామాన్యులే టార్గెట్‌గా జరుగుతున్న ఈ కోటానుకోట్ల బిజినెస్ వెనుక ఉన్న అసలు నిజాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**విజువల్ మాయ.. అసలు సాక్ష్యం ఏది?**

ఈ ఆయిల్ అమ్మేవారు చేస్తున్న అతిపెద్ద మోసం.. 'విజువల్స్'. వీడియోలో కనిపించే వ్యక్తులు తమ సొంత పొడవాటి జుట్టును, లేదా తమ కుటుంబ సభ్యుల జుట్టును మాత్రమే చూపిస్తున్నారు."ఇదిగో మా జుట్టు చూడండి, ఎంత బాగా పెరిగిందో" అని నమ్మబలుకుతున్నారు తప్ప, ఈ నూనె కొనుక్కుని వాడిన కస్టమర్లకు నిజంగా జుట్టు పెరిగిందా? అనే దానికి ఒక్క శాస్త్రీయ ఆధారం కానీ, సరైన "ఆఫ్టర్-యూజ్" సాక్ష్యం కానీ లేదు. వంశపారంపర్యంగా వారికి వచ్చిన జుట్టును అడ్డం పెట్టుకుని, ఈ నూనె వల్లే పెరిగిందని చెప్పడం వినియోగదారులను పక్కదోవ పట్టించడమేనని విశ్లేషకులు అంటున్నారు.

# ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు

పేదవారి అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

20వేల కోట్ల రూపాయల తో ప్రతి గ్రామానికి రోడ్డు తాగునీరు, పాఠశాలను అభివృద్ధి.

నర్సంపేటలో రూ. 532.24 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఇరిగేషన్ కమ్యూనికేషన్ కు ప్రాధాన్యత ఇస్తూ

తెలంగాణ రైసింగ్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం.-ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



2



- రెడ్డి వర్గానికి పోటీగా ఏకమవుతున్న బీసీలు
- వాట్సాప్ గ్రూపుల్లో పదునెక్కిన మాటల యుద్ధం
- సర్పంచ్, వార్డు ఎన్నికల్లో బీసీ నినాదం

# గ్రామ రాజకీయంలో కొత్త మలుపు

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/హైదరాబాద్ :

తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు అనూహ్యంగా మారిపోయాయి. ముఖ్యంగా బలహీన వర్గాల (బీసీ) నినాదం ఇప్పుడు పల్లె రాజకీయాల్లో కొత్త వేడిని రాజేస్తోంది. సంప్రదాయంగా గ్రామాధిక్యతను కొనసాగించిన రెడ్డి వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని, బీసీ వర్గాలు ఈసారి స్థానిక ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. గ్రామాల్లో చోటుచేసుకుంటున్న ఈ కీలక మార్పులు... ఒకవైపు అధికార కాంగ్రెస్ పార్టీకి ధీమాను పెంచుతుండగా, మరోవైపు బీఆర్ఎస్ పార్టీని తీవ్ర ఆందోళనలోకి నెడుతున్నాయి.




2

# చంద్రబాబు నన్ను ఆశీర్వదించడంతో సంతోషంగా ఉంది: తెలంగాణ మంత్రి

- -చంద్రబాబును కలిసి తెలంగాణ గ్లోబల్ సదస్సుకు ఆహ్వానించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- -చంద్రబాబు పాలన బాగుందని కోమటిరెడ్డి కితాబు
- -జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు

2



# వక్ఫ్ ఆస్తుల నమోదుకు గడువు పెంపు...

## స్వాగతించిన మంత్రి అజారుద్దీన్

- -'ఉమీద్' పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ గడువు పొడిగించిన కేంద్రం
- -మూడు నెలల పాటు పెనాల్టీ ఉండదని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడి
- -కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించిన తెలంగాణ మైనారిటీ సంక్షేమ మంత్రి అజారుద్దీన్
- -గడువు పొడిగించాలని గత నెలలోనే ప్రధానికి లేఖ రాసిన సీఎం రేవంత్ రెడ్డి
- -సాంకేతిక సమస్యల వల్లే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని విజ్ఞప్తి

2



# ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు

అక్షరవిజేతనర్సంపేట :

పేదవారి అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
వరంగల్ జిల్లాలోని నర్సంపేట లో హెలీపాడ్ కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు చేరుకోగా, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, తదితరులు పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సంపేటలో రూ. 532.24 కోట్ల పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అందులో రూ. 56.40 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి నెక్కొండ హెచ్ఎఎం రోడ్డు 2ఎల్ ఒపీఎస్ / 4ఎల్ లైన్ల రహదారికురూ. 82.56 కోట్లతో హనుమకొండ -నర్సంపేట- మహబూబాబాద్ హెచ్ఎఎం రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుకు నర్సంపేటలో రూ. 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు,రూ. 130 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహముల నిర్మాణ పనులకు, రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు, నర్సంపేట పట్టణంలో రూ. 20.కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు,రూ. 17.28 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి పాకాల హెచ్ఎఎం రోడ్డు 2ఎల్ ఒపీఎస్ లైన్ల పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. దీనితో నర్సంపేట కు విద్య, వైద్యం, రహదారి విస్తరణ వంటి ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగకరమైన రంగాలకు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రాధాన్యత లభించింది. అనంతరం జరిగిన ప్రజా పాలన విజయోత్సవ వారోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 20 వేల కోట్ల రూపాయల తో ప్రతి గ్రామానికి రోడ్డు తాగునీరు, పాఠశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఇరిగేషన్ కమ్యూనికేషన్ కు ప్రాధాన్యత ఇస్తూ ఈ నెల 8, 9 తేదీల్లో తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రొఫెసర్ జయశంకర్‌ను స్ఫూర్తిగా తీసుకుని పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.
సౌర విద్యుత్ ని ఉత్పత్తి చేసే బాధ్యతను మహిళలకు అప్పగించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ చీరల పంపిణీ కోడ్ ముగిసిన వెంటనే 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు అందేలా స్వయంగా తానే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఈ చీరలు గ్రామాల్లో మహిళలకు చేర్చే బాధ్యత మంత్రులు తీసుకోవాలని సూచించారు. వైఎస్ హయాంలో 25 లక్షల




ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారని గుర్తు చేస్త పేదల ఆత్మ గౌరవాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం లో నర్సంపేట నియోజకవర్గంలో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. 60 వేలకుపైగా ఉద్యోగాల భర్తీతో పాటు ఇచ్చిన హామీలను ఇప్పటికే అమలు చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న సౌకర్యాలు, అభివృద్ధి అవకాశాలు వరంగల్‌కూ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మార్చి 31 లోగా వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అలాగే వరంగల్‌లో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నట్లు కూడా చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మాంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇచ్చిన హామీ మేరకు పేదవారి కోసం ముఖ్యమంత్రి గడిచిన 2 సం.లలో ప్రతిసంక్షేమ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని అన్నారు.
అభివృద్ధి లో రాష్ట్రాలతో కాకుండా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నామని అన్నారు. అప్పుల కుంపటిలో ఉన్న రాష్ట్రం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారు.
పేదవారి ఆత్మగౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇళ్లు ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. రాబోయే 3 సం. లో పేదవారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 1000 కోట్ల నిధులు కేటాయించిన నర్సంపేట పై వరాల జల్లు కురిపించడం పై ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన శాసనసభ్యులు నియోజక వర్గానికి నాణ్యమైన విద్యను వైద్యాన్ని అందించడానికి రూ. 200 కోట్ల వ్యయం తో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్, తో పాటు రూ. 154 కోట్ల తో మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేయడం జరిగిందని కోట్లాది రూపాయలతో రోడ్ల విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు

# వక్ఫ్ ఆస్తుల నమోదుకు గడువు పెంపు...

దేశవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తులను 'ఉమీద్' పోర్టల్‌లో నమోదు చేసేందుకు విధించిన గడువును పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ స్వాగతించారు. ఈ అదనపు సమయాన్ని సద్వినియోగం చేసుకొని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు, ముతావల్లీలకు (ఆస్తుల సంరక్షకులు) ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ విషయంపై కీలక ప్రకటన చేశారు. వక్ఫ్ ఆస్తుల నమోదుకు శుక్రవారంతో గడువు ముగిసినప్పటికీ, మరో మూడు నెలల పాటు ఎలాంటి జరిమానా విధించబోమని స్పష్టం చేశారు. ఈలోగా నమోదు చేసుకోలేని వారు తమ రాష్ట్రాల్లోని వక్ఫ్ ట్రైబ్యునళ్లను సంప్రదించవచ్చని సూచించారు. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 9 లక్షల వక్ఫ్ ఆస్తులకు గాను, ఇప్పటివరకు కేవలం 1.51 లక్షల ఆస్తులు మాత్రమే పోర్టల్‌లో నమోదయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. గడువు పొడిగించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెలలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. సాంకేతిక సమస్యలు, శతాబ్దాల నాటి రికార్డుల లభ్యతలో జాప్యం, ముతావల్లీలకు ఆన్‌లైన్ ప్రక్రియపై అవగాహన లేకపోవడం వంటి కారణాల వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని ఆయన ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అన్ని ఆస్తుల వివరాలను కచ్చితత్వంతో, పారదర్శకంగా నమోదు చేసేందుకు కనీసం ఏడాది పాటు గడువు పొడిగించాలని కోరారు. "వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, పారదర్శకతను బలోపేతం చేయడానికి ఈ గడువు పొడిగింపు చాలా ముఖ్యం. దీనివల్ల తెలంగాణ ప్రజలకు ఈ సంస్థల ద్వారా అందే సేవలు, మద్దతు నిరంతరాయంగా కొనసాగుతాయి" అని మంత్రి అజారుద్దీన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

# విద్యతో పాటు నైపుణ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

## -మెగా- పేరెంట్ టీచర్ డే సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి, డిసెంబర్ 5 :

విద్యతో పాటు విద్యార్థుల్లో వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. టెక్కలి జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మెగా పేరెంట్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని తెలిపారు. అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో నూతన సంస్కరణలు తీసుకురాబోతున్నామని మంత్రి ప్రకటించారు. "డీఎస్సీ అంటే టీడీపీ... టీడీపీ అంటే డీఎస్సీ" అని పేర్కొన్న మంత్రి అచ్చెన్నాయుడు, తమ ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలు, విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత కారణంగా అవి మళ్లీ తెరుచుకుంటున్నాయని అన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌమ దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు ప్రాతినిధ్యం వహించిన టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని, గత ప్రభుత్వ హయాంలో అటకెక్కిన అభివృద్ధి ఇప్పుడు పరుగులు పెడుతోందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ సమావేశాల ముఖ్య ఉద్దేశాన్ని గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమై వారి ప్రగతి నివేదికలు, విద్యా ప్రమాణాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 4 వేల కోట్లతో కృషి చేస్తుందని, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేరెంట్-టీచర్ మీటింగ్ అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో ఉన్న వసతులు, బోధన నాణ్యత, మధ్యాహ్న భోజన ప్రమాణాలపై చర్చించిన మంత్రి... వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడంతో పండగ వాతావరణం నెలకొంది.



# 'హక్కి పిక్కీ' ఆయిల్ మాయాజాలం









### సహజసిద్ధం పేరిట దోపిడీ

"ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు", "అడవిలో దొరికే మూలికలతో చేశాం" అంటూ సెంటిమెంట్ రగిలిస్తూ, ఒక్కో బాటిల్‌ను వేల రూపాయలకు అమ్ముతున్నారు. కేవలం నమ్మకం మీద ఆధారపడి లక్షల మంది వీటిని ఆర్డర్ చేస్తున్నారు. తీరా వాడాక ఫలితం లేకపోగా, ఎవరిని అడగాలో తెలియక మోసపోతున్నారు. ఈ దందా ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లు."కేవలం డబ్బులు వస్తున్నాయని, సదరు ఉత్పత్తి నాణ్యతను పరిశీలించకుండా, నిజంగా ఫలితాలు ఉంటాయా లేదా అని తెలుసుకోకుండా ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా సెలబ్రిటీల బాధ్యతారాహిత్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి."కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం, తప్పుదోవ పట్టించే ప్రకటనల్లో నటించినా, ప్రచారం చేసినా వారిదే బాధ్యత. కానీ, జుట్టు పెరగకపోయినా, జుట్టు ఊడిపోయినా బాధ్యత వహించే నాధుడే లేడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రజల బలహీనతలతో ఆడుకుంటున్న ఇలాంటి నకిలీ ఆయిల్ దందాలపై, వారికి సహకరిస్తున్న సోషల్ మీడియా ప్రచారకర్తలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జుట్టు పెరుగుదల అనేది ఆరోగ్యం, జీన్స్ మీద ఆధారపడి ఉంటుంది తప్ప.. సోషల్ మీడియాలో చూపే మాయాజాల నూనెలతో కాదని ప్రజలు గ్రహించాలి.

# గ్రామ రాజకీయంలో కొత్త మలుపు

### 'రెడ్డి' వర్గమే లక్ష్యంగా...బీసీల ఐక్యత

గ్రామాల్లో బీసీ వర్గానికి చెందిన యువత, నాయకులు చురుగ్గా ఏకమవుతున్నారు. రెడ్డి వర్గమే లక్ష్యంగా సోషల్ మీడియాలో, ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో సందేశాలు పంచుకుంటున్నారు. గత దశాబ్దాలుగా గ్రామ రాజకీయాల్లో ఒక వర్గం ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ, 'ఈసారి అధికారం మనదే' అనే నినాదంతో బీసీ వర్గం ముందుకు దూసుకుపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ఐక్యత ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

### కాంగ్రెస్‌లో జోష్.. బీఆర్ఎస్‌లో కరువు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ వైపు అభ్యర్థుల తాకిడి అసాధారణంగా పెరిగింది. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. 'అధికార పార్టీ' గాలి వీస్తుండటంతో, కాంగ్రెస్ నాయకులు గెలుపు ధీమాతో ఉన్నారు. దీనికి పూర్తి విరుద్ధంగా, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి గ్రామాల్లో అభ్యర్థులు కరువయ్యారు. అధికార పక్షం మారిపోవడం, పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటంతో, పోటీ చేయడానికి కూడా నేతలు భయపడుతున్నారు. దీంతో, చాలాచోట్ల బలమైన అభ్యర్థుల కోసం బీఆర్ఎస్ నేతలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలతో పాత అధికార పార్టీ నేతల్లో తీవ్ర ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోంది.

### " పదేళ్లలో ఏం చేశారు?" అని నిలుస్తున్న ప్రజల

స్థానిక ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలు, అభ్యర్థులు గ్రామాల్లో ప్రజల నుంచి, ముఖ్యంగా యువకుల నుంచి తీవ్ర ప్రశ్నలను ఎదుర్కొంటున్నారు. "గత పదేళ్లు అధికారం లో ఉండి ఏం చేశారు?", "మీరు చేసిన అభివృద్ధి పనులు ఏమిటి?", "మళ్లీ మీకెందుకు ఓట్లు వేయాలి?" అంటూ యువకులు, ఓటర్లు నిలదీయడం మొదలుపెట్టారు. దశాబ్ద కాలం అధికారంలో ఉన్నప్పటికీ, గ్రామాల్లో తాగునీరు, రోడ్లు వంటి కనీస సమస్యలు ఇంకా తీరలేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా, గ్రామ రాజకీయం బీసీ వర్గాల సమీకరణ, అధికార మార్పిడి కారణంగా ఊహించని మలుపు తిరిగింది. ఈ పరిణామాలు రాబోయే స్థానిక ఎన్నికల ఫలితాలను పూర్తిగా ప్రభావితం చేయనున్నాయి.

# చంద్రబాబు నన్ను ఆశీర్వదించడంతో సంతోషంగా ఉంది: తెలంగాణ మంత్రి

(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తనను ఆశీర్వదించడంతో ఎంతో సంతోషం కలిగిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు ఆయన చంద్రబాబును ఆహ్వానించారు. ఇరువురు దాదాపు గంటన్నర సేపు సమావేశమయ్యారు.
చంద్రబాబుతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు పాలన బాగుందని కొనియాడారు. తనకు మంచి అరకు కాఫీ ఇచ్చారని, అదే విధంగా వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించారని తెలిపారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం పట్ల చంద్రబాబు తనను అభినందించారని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌కు కోమటిరెడ్డి ఒక సూచన చేశారు. జగన్ అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించాలని ఆయన సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సభకు వెళ్లి పోరాటం చేసిందని ఆయన గుర్తు చేశారు.

# ఆసరా బ్రోచర్ ఆవిష్కరణ...

శ్రీకాకుళం, డిసెంబర్ 05... వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ఆసరా సంస్థ అలుపెరుగని కృషి చేస్తుందని వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ అన్నారు.. శుక్రవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆసరా సంస్థ ప్రచురించిన గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో అతిపెద్ద ఆర్గనైజేషన్ గా ఆసరా అవతరించిందని.. దేశ వ్యాప్తంగా వినియోగదారులకు అవగాహన కల్పించడంలో ఆసరా సంస్థ ముందు వరసలో నిలిచిందని అన్నారు.. ఈ నెల ఆరవ తేదీన విజయవాడలో జాతీయ సెమినార్ జరుగుతుందని.. దీనికి సంబంధించి గోడపత్రిక ఆవిష్కరణ ఈ రోజు చేశామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఆసరా సంస్థ ప్రతినిధులు డాక్టర్ గంజి ఆర్ ఎజ్రా.. కె పి సారధి.. స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్..శాసపు జోగినాయుడు.. గుడ్ల జగ్గారావు.. గేదెల లక్ష్మీ.. సుగంధం సంజీవరావు.. డాక్టర్ బొడ్డేపల్లి ప్రసాదరావు.. నీలి కిరణ్ డి. కృష్ణారావు .. తిరుపతి రావు.. తదితరులు పాల్గొన్నారు....

# ప్రకృతి ప్రతీకారమా మనిషి స్వయంకృతాపరాదమా



## - అభివృద్ధి పేరిట విధ్వంసం స్వార్ధంతో భవిష్యత్తు అంధకారం

మనిషి పురోగతికి పరుగులు తీస్తున్నాడు. ఎత్తైన భవనాలు నిర్మిస్తూ, ఆకాశాన్ని తాకే కలలు కంటున్నాడు. కానీ విచారకరమేమిటంటే, ఈ 'అభివృద్ధి' మాటున భూమిని విపరీతంగా దోచుకుంటూ, మనకు జీవం ఇచ్చిన ప్రకృతినే నాశనం చేస్తున్నాడు.

మనం నేడు ఎదుర్కొంటున్న అతివృష్టి (అధిక వర్షాలు), అనావృష్టి (కరువు), భయంకరమైన వరదలు, వడగాలులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు... ఇవేవీ ప్రకృతి మనపై చూపుతున్న కోపం కాదు. ఇవన్నీ మన స్వార్థానికి, నిర్లక్ష్యానికి ప్రతిఫలాలు.

ప్రకృతిని మనం భాగస్వామిగా చూడకుండా, కేవలం వినియోగించే వస్తువుగా చూస్తున్నాం. అదే ఇప్పుడు విపత్తుల రూపంలో మన కళ్ల ముందు విధ్వంసం సృష్టిస్తోంది.

**-భయపెట్టే వాస్తవాలుు మన భవిష్యత్తు ఎక్కడికి ?**

గత మూడు దశాబ్దాలలో భారతదేశంలో ప్రకృతి విపత్తుల కారణంగా 80,000 మందికి పైగా మరణించారు. దాదాపు రూ. 50 లక్షల కోట్లకు పైగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ గణాంకాలు పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో తెలియజేస్తున్నాయి.

ప్రపంచంలో ప్రకృతి విపత్తులకు అత్యంత ప్రభావిత దేశాలలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. వందేళ్లలో సగటు ఉష్ణోగ్రత 1.2ళీ%జ% పెరగడం, వేడి తరంగాలు, వర్షాల అసమతుల్యత, ఊహించని వరదలు... ఇవన్నీ కూడా మనిషి సృష్టిస్తున్న వినాశకానికి నిదర్శనాలు. ఈ సంఖ్యలు కేవలం లెక్కలు కావు, మనిషి చేస్తున్న తప్పిదాలకు సాక్ష్యాలు. ప్రకృతిని మనం నాశనం చేస్తే, అది మన జీవనాధారాన్నే నాశనం చేస్తుంది.

**మనిషి చేస్తున్న విధ్వంసకర పనులు**

**అడవుల నరికివేత:** ఏటా 15 లక్షల హెక్టార్ల అడవులు నరికివేయబడుతున్నాయి. అడవులు తగ్గితే వర్షాలు తగ్గుతాయి అనే సత్యాన్ని మనం విస్మరించాం.

**కాలుష్యం:** ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలు కాంక్రీట్ అడవులుగా మారి కాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్నాయి, ఊపిరాడకుండా చేస్తున్నాయి.

**నీటి సంక్షోభం :** భూగర్భ జలాలు 30% తగ్గిపోయాయి.

ప్లాస్టిక్ విషం : లక్షల టన్నుల ప్లాస్టిక్ భూమిని, నదులను, సముద్రాలను విషపూరితం చేస్తోంది.

భూమిని దోచుకునే పనిలో పడ్డాం కానీ, దాన్ని తిరిగి సారవంతం చేసే బాధ్యతను పూర్తిగా మరిచిపోయాం.

ప్రకృతి కోపానికి మొదట బలి అయ్యేది అన్నదాతే

వాతావరణంలో అకస్మాత్తుగా వచ్చే మార్పులకు అందరికంటే ఎక్కువగా నష్టపోయేది మన రైతన్నే. సకాలంలో వర్షం లేకపోవడం, ఒక్కసారిగా ముంచెత్తే



వరదలు, పంట నష్టం, రుణభారం, నిరాశ... ఇవన్నీ రైతు జీవనాన్ని నాశనం చేస్తున్నాయి.

ఇది కేవలం రైతు సమస్య కాదు మనందరి నిర్లక్ష్యానికి శిక్ష.

రైతు బతకాలంటే ప్రకృతి బతకాలి. ప్రకృతిని నాశనం చేస్తే మనిషికి మనుగడ ఉండదు అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.

మార్పు మనలోంచే రావాలి

ప్రకృతిని కాపాడటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత. ఇప్పటికైనా మేల్కొకపోతే భవిష్యత్తు అంధకారమే.

మనం ఆచరించవలసిన కొన్ని చర్యలు:

హరిత ఉద్యమంలో భాగం కావాలి: ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, దాన్ని పెంచి పెద్ద చెట్టుగా



మార్చాలి. కేవలం నాటడం కాదు, దానిని కాపాడుకోవడం మన బాధ్యత.

ప్లాస్టిక్ నిషేధం: ప్లాస్టిక్ సంచులు, ప్యాకేజింగ్‌ను పూర్తిగా నిషేధించాలి. తిరిగి వాడుకోదగిన వస్తువులకు అలవాటు పడాలి.

నీటి సంరక్షణ: ప్రతి ఇంట్లో వర్షపు నీటి నిల్వ (రెయిన్ హార్వెస్టింగ్) గుంతలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. నదులు, చెరువులను కాపాడడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి భద్రత సాధ్యమవుతుంది.

సుస్థిర శక్తి: సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచాలి.

అప్పుడే పర్యావరణానికి హాని కలగకుండా అభివృద్ధి సాధ్యమవుతుంది.

**సేంద్రీయ వ్యవసాయం:** భూమి ఆరోగ్యాన్ని కాపాడే పద్ధతులను అమలు చేయాలి. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, జీవ ఎరువులు, సేంద్రీయ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలి.

ప్రకృతిపై మనిషి ఆధిపత్యం చెలాయించాలనుకోవడం కాదుబీ ప్రకృతిని ప్రేమించడం, పరిరక్షించడం మరియు ప్రకృతితో కలిసి జీవించడం నేర్చుకోవాలి. అప్పుడే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం.

**నేచర్ లేనిదే ఫ్యూచర్ లేదు.**

**జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు**

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-





ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ లో కలిపిన విషయం తెలిసిందే స్థానిక నాయకులు ఆందోళన గుర్రై స్థానిక శాసనసభ్యులు మల్ రంగారెడ్డికి తుర్కయంజాల్, ఆదిభట్ల మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్ లో కలపవలసిందిగా వినతి పత్రం అందించారు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవ ఫలితంగా తుర్కయంజాల్, ఆదిబట్ల మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్ కి మారుస్తున్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎల్బీనగర్ జోన్ అధికారులు తుర్కయంజాల్ మున్సిపల్ వచ్చి రికార్డులను గురువారం సాయంత్రం ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. తుర్కయంజాల్, ఆదిబట్ల మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్ లోకి మారిన సందర్బంగా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజల కోసం ప్రజల కొరకైళ్ఞా% అనునిత్యం పాటు పడే ప్రజా నాయకుడు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు.

# చట్ట వీరుద్ద చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## -మర్కుక్ ఎస్ఐ దామోదర్

అక్షర విజేత గజ్వేల్ :

ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తూ ఆలయాల వద్ద చేరికలను చేపట్టిన పలువురు వ్యక్తుల మీద మర్కూక్ ఎస్ఐ దామోదర్ కేసు నమోదు చేశారు. ఎన్నికల నియమాల ప్రకారం ఆలయాల వద్ద, పాఠశాలల వద్ద, ఇతర ప్రభుత్వ భవనాల సమూహంలో ఎలాంటి ప్రచారాలు, చేరికలు నిర్వహించకూడదని గురువారం రోజునే సర్పంచ్ అభ్యర్థులకు తెలియజేయడం జరిగిందని శు క్రవారం రోజున ఇట్టి సమావేశం ఏర్పాటు చేసినందుకు ఈ చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్సై దామోదర్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ ఉన్నన్ని రోజులు మండల ప్రజలు మండలంలో ముందస్తు అనుమతి లేకుండా చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడ వద్దని సూచించారు.





# కాంగ్రెస్ తప్పుదారి ప్రచారం పవన్ కళ్యాణ్‌పై దిష్టి తొలగింపు కార్యక్రమం

అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట డివిజన్ బస్ స్టాప్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శనివారం జనసేన శ్రేణులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, గుమ్మడికాయతో దిష్టి తీశారు. ఈ సందర్భంగా నందగిరి సతీష్ మాట్లాడుతూ ఇటీవలి ఏపీ కోనసీమ పర్యటనలో పవన్ కళ్యాణ్ కొబ్బరి చెట్లపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ కాంగ్రెస్ నాయకులు వక్రీకరించి, ప్రజలను తప్పుదారి పట్టించేలా మాట్లాడటం ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పెద్దల "అజ్ఞాన రాజకీయాలు" వారి దిష్టిగా మారి పవన్ కళ్యాణ్ కి తగిలాయని, అందుకే సభలో దిష్టి తీసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం ప్రజల కోసం, రాష్ట్రాల కోసం నిబద్ధతతో సాగుతున్నదని, కాంగ్రెస్ నాయకుల అసత్య ప్రచారాలు జనసేన శ్రేణులను మరింత ఉత్సాహపరుస్తాయని సతీష్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో విర మహిలా విభాగం చైర్మన్ కావ్య,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవ రెడ్డి, లక్ష్మీ, రమ్య, సంతోషి, వెంకటలక్ష్మి, పద్మజ, జయమ్మ, స్వాతి, నాయకులు జీవన్, సాయికృష్ణ, దుర్గ ప్రసాద్, రమేష్, రామకృష్ణ, వెంకటేష్, మహేష్, ప్రవీణ్, శ్రీకాంత్, కళ్యాణ్ నాయుడు, పవన్, వెంకటేష్, లానా తదితరులు పాల్గొన్నారు. స్థానికంగా భారీగా జనశ్రేణులు హాజరై పవన్ కళ్యాణ్ పై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.



# విద్యార్థుల భద్రత ఉపాధ్యాయులపై ఉంది

## -స్నేహిత తో విద్యార్థినిలకు బరోసా

అక్షర విజేత: చిగురుమామిడి

రక్షణ భద్రత బాలబాలికల చట్టాలపై స్నేహిత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి వారి లో ధైర్యం భరోసా కల్పించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలువల సువర్ణ అన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాలికల రక్షణ పట్ల తల్లిదండ్రుల కన్నా ఎక్కువ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మానవీయకోణంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.నరసింహస్వామి, ఉపాధ్యాయులు పి.అనురాధ,ఎం.అనిత కుమారి,కే ప్రేమలత,వి రవీందర్,అంగన్వాడి టీచర్ జి.పద్మ ,సి ఏ సింగిరెడ్డి లత,వి.వో గట్టు పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ముక్కునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గజ్జి జ్యోతి నాగేష్ గౌడ్.

## -గజ్జి జ్యోతి నాగేష్ గౌడ్ నామినేషన్ పత్రాలు దాఖలు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



ముక్కునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గజ్జి జ్యోతి నాగేష్ గౌడ్ నామినేషన్ వేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముక్కునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గజ్జి జ్యోతి నాగేష్ గౌడ్ శుక్రవారం దండుమైలారం గ్రామపంచాయతీలో ఎన్నికల రిటైర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు కి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. గ్రామస్తులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని ప్రసాదించాలని కోరారు.

# గ్లోబల్ సమ్మిట్ కి కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు ఆహ్వానం.

## బెంగుళూరులో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ని బెంగుళూరులో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. డిసెంబర్ 8, 9వ తేదీలలో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ కి ప్రభుత్వం తరపున డీకే శివకుమార్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డిని డీకే శివకుమార్ ఆప్యాయంగా పలకరించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలు రాష్ట్ర అభివృద్ధి గురించి తెలుసుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి అన్నివిధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి


అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్. 161 జాతీయ రహదారి పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జంబి కుంట సర్వీసు రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు గుర్తుతెలియని వ్యక్తి సంబంధించిన వివరాలు తెలియలేదన్నారు. మృతి చెందిన వ్యక్తి ప్రస్తుతం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించామన్నారు. ఎవరైనా మృతి చెందిన వ్యక్తిని గుర్తిస్తే పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్లో 8712657924, 8712657884 ఇట్టి ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

# నెర్రపల్లి బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా ఓర్సు హేమలత శ్రీహరి నామినేషన్.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



నెర్రపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఓర్సు హేమలత శ్రీహరి నామినేషన్ వేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఓర్సు హేమలత శ్రీహరి శుక్రవారం దండుమైలారం గ్రామపంచాయతీలో ఎన్నికల రిటైర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నిరంతరం గ్రామస్తుల మేలుకోరే మీమనిషిగా గ్రామస్తులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గ్రామ ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని ప్రసాదించాలని కోరారు.

# జిల్లాలో క్రీడా సదుపాయాలను మరింత బలోపేతంకై కృషి చేస్తా

## -ఎంవీ సుబ్బారావు స్మారక ముగింపు పోటీల్లో ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఎంవీ సుబ్బారావు స్మారకంగా నిర్వహించిన నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాల మహోత్సవ ముగింపు సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధన్‌పాల్ సూర్యనారాయణ విజేతలైన క్రీడాకారులకు పతకాలు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ "పాఠశాల దశలో క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయన్నారు. జిల్లాలో క్రీడా సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారుల్లోని ప్రతిభ దేశ భవిష్యత్తుకు పునాదులు " అని తెలిపారు. గతంలో కలెక్టరేట్ గ్రౌండ్ ని కమర్షియల్ టైపులో



మార్చాలని చాలా ప్రయత్నాలు జరిగాయని, వాటిని అడ్డుకొని ఇప్పుడు మైదానాన్ని ఇలా ఉంచడంలో నా కృషి ఎంతో ఉందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మన నిజామాబాద్ జిల్లాకు ఒక స్టేడియం ఖచ్చితంగా కావాలని గళం వినిపిస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఈ అసోసియేషన్ వాళ్లు ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించిన వారికి నా ట్రస్ట్ తరఫున ఎటువంటి సహాయ సహకారలైన అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో



జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రశాంత్, ట్రెజరర్ గంగ మురళి, బీజేపీ నాయకులు,వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బర్ధీపూర్ బిఆర్ఎస్ నేతలు

## -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్ పల్లి మండలం బర్ధీపూర్ గ్రామ బిఆర్ఎస్, కీలక నాయకులు సహా 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నాయకులు తమ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. ఎస్టీలకు అన్ని సౌకర్యాలు, రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు



బీమా, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించారు. రాబోయే బర్దిపూర్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెంకట్ రెడ్డి, మాజీ



సర్పంచ్ నారాయణ రెడ్డి నేతృత్వంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సిరికొండ సుభాష్ రెడ్డి, మన్నే గోపాల్,బాల్ రెడ్డి, కానుకరాజు, గంగారెడ్డి, తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో నారాయణ రెడ్డి, భాగరెడ్డి, రాంరెడ్డి, జితేందర్, నిరేడి దాస్, నర్సయ్య, దేవరాజ్,రవి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల ర్యాలీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా ఏసీబీ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పాత కలెక్టరేట్ వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ మైదానం నుంచి సాయి రెడ్డి పెట్రోల్ బంక్ వరకు కొనసాగింది. అవినీతి రహిత సమాజం కోసం నినాదాలు చేస్తూ ప్రజలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ.. కరప్షన్ తో నష్టాలు, ఇబ్బందులపై ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. యాంటి కరప్షన్ బ్యూరో ద్వారా క్యూ ఆర్ కోడ్ రిలీజ్ చేయడం జరిగిందని, క్యూఆర్ కోడ్ ద్వారా



ఫిర్యాదులు సమాచారం అందించవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరప్షన్ అనేది క్రైమ్ లాంటిదని ప్రజలు స్పందించి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిజామాబాద్ డీసీపీ బసవరెడ్డి, అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శేఖర్ గౌడ్, ఏసీబీ అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# సాలురాలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ హద్దుల్లో ఉన్న సాలూరా మండలం లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బోదన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకట నారాయణ, బోధన్ రూరల్ ఎస్ఐ మశ్చేంధర్, ఎడపల్లి ఎస్సై రమ , రెంజల్ ఎస్ఐ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ జరిగింది. ఈ సందర్భంగా ఎసిపీ మాట్లాడుతూ.... ఫ్లాగ్ మార్చ్ ప్రజల్లో నమ్మకం పెంపొందించడం , శాంతి భద్రతలు కాపాడడం ,ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడం లక్ష్యంగా నిర్వహించినట్లు తెలిపారు .ప్రజలందరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి , ఎన్నికల నియమాలు పాటించి, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో , గందరగోళం సృష్టించడం, బెదిరింపులకు పాల్పడిన లేదా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిజామాబాద్ కమిషనరేట్ ఈ ప్రాంతంలో



స్వేచ్ఛాయుత , నిష్పక్షపాతంగా, శాంతియుత ఎన్నికలు నిర్వహించడానికి కట్టుబడి ఉంది అని తెలియజేశారు.





# దత్తత గ్రామాల ఏకగ్రీవ సర్పంచ్ లకు అభినందనలు తెలిపిన కేసీఆర్

## -మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే





అక్షర విజేత గజ్వేల్ :

మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే మన గ్రామాలు మరింత అభివృద్ధి చేసుకుందామని దత్తత గ్రామాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బరోసా ఇచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత కు తీసుకున్న ఎర్రవల్లి, నరసన్నపేట గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ అభ్యర్థులను ఎర్రవల్లి సర్పంచ్ గా కవితా రామ్మోహన్ రెడ్డి, నరసన్నపేట సర్పంచ్ గా బాల్ నరసయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లను వార్డు మెంబర్లను తమ ఫామ్హౌస్ కు పిలుచుకొని మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అభినందనలు వ్యక్తం చేశారు. ముందుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్లను శాలువాతో సత్కరించి స్వీట్స్ ఇచ్చి ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ప్రతి వార్డు మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులతో గ్రామ ప్రజలతో మమేకమై కలిసి గ్రామ అభివృద్ధి దిశలో ముందు ఉంచాలని హితవు ఇచ్చారు. మనపై నమ్మకంతో ఇతర పార్టీల కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారికి అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా సహకరించాలని అన్నారు.అనంతరం మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారుద


# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఆహ్వానం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

అమరావతి సీఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి, ఈ నెల డిసెంబర్ 8, 9 తేదీలలో హైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు విచ్చేయాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వ తరఫున రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారిక ఆహ్వానం అందజేశారు. దావోస్ ఆర్థిక ఫోరం నమూనాలో నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచ, జాతీయ స్థాయి పరిశ్రమల నేతలు, వ్యాపార సంస్థలు, ఆర్థిక నిపుణులు, విధాన రూపకర్తలు పాల్గొననున్నట్లు మంత్రి ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు కి వివరించారు. తెలంగాణను %వి%3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా జరుగుతున్న ఈ మహత్తర సదస్సు దేశ అభివృద్ధికి కూడా దిశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వీఫ్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

# నక్కలగుట్ట తండా సర్పంచ్, వార్డు సభ్యుల ఏకగ్రీవం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : డిచ్ పల్లి మండలం నక్కల గుట్ట తండా గ్రామ పంచాయతీ లో లకావత్ దేవి సింగ్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నక్కలగుట్ట తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవ ఎన్నుకోవడం సంతోషకరమన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లకవత్ దేవి సింగ్, ఉప సర్పంచ్ అంగోత్ సురేందర్, వార్డు సభ్యులు శ్రీనివాస్,చాంగు భాయి,లలితా బాయి రవి, సావిత్రి,చాంగు బిల్లా లకావత్, మాజీ ఎంపీపీ కంచెటి గంగాధర్ , గ్రామ పెద్దలు చందర్ నాయక్, రమేష్ నాయక్, నారాయణ ముని రామ్, రవి నాయక్ సుదర్శన్ మోబి సింగ్ తదితరులు పాల్గొన్నారు.






# వైన్స్ నిర్వాహకుల

# ఇష్టారాజ్యం

## -సమయానికి ముందే షాప్ బంద్- రెండు వైన్స్ అమ్మకాలు ఒకే చోట!

## - జనగామ ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంపై మద్యం ప్రియుల ఆగ్రహం

## -ఎక్సైజ్ ఏఎస్పీ ప్రవీణ్, సీఐ భాస్కర్ పై చర్యలు తీసుకోవాలి

## - నిద్రావస్థలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ - ఎక్సైజ్ శాఖ పట్టించుకోకపోవడానికి

## -మామూళ్ల మత్తు కారణం అంటున్న మద్యం ప్రియులు

**అక్షరవిజేత, తరిగొప్పుల/జనగామ:** తరిగొప్పుల మండల కేంద్రంలోని వైన్స్ నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. మండల కేంద్రంలో రెండు వేరు వేరు వైన్స్ షాపులకు లైసెన్సులు ఉన్నప్పటికీ, మద్యం అమ్మకాలన్నీ ఒకే షాపులో, ఒకే కౌంటర్ ద్వారా జరుగుతుండటంతో మద్యం ప్రియులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా, చర్యలు తీసుకోవడంలో జనగామ ఎక్సైజ్ ఏఎస్పీ ప్రవీణ్ మరియు సీఐ భాస్కర్ నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం**

తరిగొప్పుల లో లైసెన్స్ పొందిన కొమురవెల్లి వైన్స్, సత్య వైన్స్
రెండు వైన్స్ షాపులు వేరు వేరుగా నిర్వహించాల్సి ఉన్నా, నిర్వాహకులు సిండికేట్ గా ఏర్పడి ఒక్కరే మరో వైన్స్ ను కొనుగోలు చేసి రెండింటి అమ్మకాలు ఒకే దుకాణంలో జరుపుతున్నారు. దీని వల్ల వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందడం లేదని పారదర్శకత లోపిస్తోందని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

**సమయానికి ముందే షాప్ బంద్**

అంతేకాకుండా, వైన్స్ దుకాణాలను నిర్ణీత సమయం కంటే ముందే మూసివేస్తున్నారనే ఫిర్యాదులు కూడా వినిపిస్తున్నాయి. దీనివల్ల రాత్రిపూట మద్యం కొనుగోలు చేయాలనుకునే వారికి తీవ్ర ఇబ్బందులు



ఎదురవుతున్నాయి. నిబంధనల ప్రకారం నడుచుకోవాల్సిన వైన్స్ నిర్వాహకులు అధికారుల అండతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.
రెండు వైన్స్ షాపులను వేరు వేరుగా ఏర్పాటు చేసి, వేరు వేరు కౌంటర్ల ద్వారా అమ్మకాలు జరపాలని,నిర్ణీత సమయం వరకూ వైన్స్ దుకాణాలు తెరిచి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,నిబంధనలు ఉల్లంఘిస్తున్న వైన్స్ నిర్వాహకులపై మరియు సమాచారం ఇచ్చినా పట్టించుకోని ఎక్సైజ్ ఏఎస్పీ ప్రవీణ్, సీఐ భాస్కర్ పై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా జనగామ నుండి హుస్నాబాద్, హన్మకొండ వెళ్ళే ప్రధాన రహదారిపై వైన్స్ ఏర్పాటు చేయటం వలన వైన్స్ చుట్టూ ప్రక్కల ఉన్న ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్, శ్రీ కృష గీతాశ్రమం, ప్రైవేటు పాఠశాల కు వెళ్ళే మహిళలు, విద్యార్థులు, అధికారులు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.నిర్వాహకుల ఇష్టారాజ్యంపై ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని పరిగణలోకి తీసుకుని, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని, నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు మరియు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జనగామ ఎక్సైజ్ శాఖ ఎస్పీ వెంటనే స్పందించి ఏఎస్పీ, ప్రవీణ్ సీఐ భాస్కర్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఎస్సై అనిల్ పై చర్యలు తీసుకోవాలని లేని యెడల ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతోంది అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబ సస్పెండ్



GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE DIRECTOR OF PANCHAYAT RAJ AND RURAL EMPLOYMENT, URDU HALL LANE: HIMAYATNAGAR: HYDERABAD

PRESENT: Dr. G.SRIJANA, I.A.S., DIRECTOR, PR & RE.

Procgs. No.CPRRE-B1/ESST/DSPC/14/2025, Dated:05.12.2025

| | |
|---|---|
| Sub:- | Establishment – DPOs – Sri T.Sai Baba, District Panchayat Officer, Sangareddy – Proceeded on leave frequently and absent from certain duties by the District Panchayat Officer, Sangareddy and also received certain allegations against the above said officer – Suspension from service – Orders – Issued. |
| Read:- | 1. Lr.No.1400/2024/A3-Pts, dt.04.12.2025 of the District Collector & District Election Authority, Sangareddy District. 2. Allegations received from the public and also Panchayat Secretaries. |

****

ORDER:

In the reference 1st read above, the District Collector & District Election Authority, Sangareddy District has submitted that, Sri T. Sai Baba, District Panchayat Officer, Sangareddy has proceeded on leave from 05.08.2025 to 13.08.2025 i.e., (9) days, 29.10.2025 to 12.11.2025 i.e., (15) days and 02.12.2025 to 04.12.2025 (3) days on personal affairs and medical grounds and requested to sanction Earned leave for the said period.

The District Collector & District Election Authority, Sangareddy, has informed that, Sri T.Sai Baba, District Panchayat Officer, Sangareddy has not been attending to office regularly from the date of issue of Election Notification to 2nd Ordinary elections to Gram Panchayats -2025. The said officer has further been negligent and irresponsible in discharge of duties. Due to frequent requests for leave by Sri T.Sai Baba, District Panchayat Officer, Sangareddy, it is causing disturbances and inefficiencies in the administrative functions and requested to take further necessary action in the matter.

In view of the above, after careful examination in the matter and in exercise of powers conferred by sub rule (1) of Rule 8 of T.S. Civil Services (CC&A) Rules, 1991, Sri T.Sai Baba, District Panchayat Officer, Sangareddy District is hereby placed under suspension with immediate effect, i.e. from 05.12.2025.

It is further ordered that, during the period this order remains in force, Sri T.Sai Baba, District Panchayat Officer, Sangareddy district shall not leave the headquarters without obtaining the prior permission of the undersigned.

ఐ సంగారెడ్డి
గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కమీషనర్ సృజన ఉత్తర్వు లు జారిచేసారు. చాలా కాలంగా పెన్ గన్ పత్రికలలో అతనీ పైన వస్తున్నా అవినీతి ఆరోపణలు మరియు ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ కు చేసిన పిర్యాదులను మరియు ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారు అనే కారణాలతో జిల్లా కలక్టర్ ప్రావీణ్య పంచాయతీ రాజ్ కమీషనర్ కి రిపోర్ట్ చేయడం వలన అట్టి రిపోర్ట్ ను ఆధారం చేసుకొని సస్పెండ్ చేయడం జరిగింది. చిన్న చిన్న విషయాలలో పంచాయతీ కార్యదర్శిలను వేదిస్తూ అవినీతికి పాల్పడే వారని కొంతమంది కార్యదర్శులు సైతం తెల్పడం జరిగింది. డిపిఓ సాయిబాబా ను సస్పెండ్ చేసినందుకు కొంతమంది పంచాయతీరాజ్ ఉద్యోగులు సైతం ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.





# మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి



అందోల్
ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకల సందర్భంగా జోగిపేట్ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో జరిగిన సందర్భంగా ఆందోల్ మండల మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి అభిమానుల కోలాహలం మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చేర్మన్ స్వగ్రామం అయిన నేరడిగుంట నుండి భారీ ర్యాలీగా వచ్చారు.ఈసందర్భంగా పెన్ గన్ తో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా నేరడిగుంట గ్రామాన్ని దత్తత గా తీసుకొని అభివృద్ధి చేస్తున్న దేవుడు మా మంత్రి అని దశాబ్దాలుగా కలగా మిగిలిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసి గ్రామ ప్రజల చిర కాల కోరిక నెరవేర్చి ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు.అధికార పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కి బాటలు వేయాలని ఆందోల్ మండలంలో అత్యధిక స్థానాలు గెలుపించుకుని అభివృద్ధి ప్రదాత అయిన మంత్రి దామోదర రాజనర్సింహ కి గిఫ్ట్ గా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.చేర్మన్ వెంట మాజీ సర్పంచ్ లు మైలుగుండ్ల చందులత వీరమల్లప్ప,దోడ్డోళ్ల కిష్టయ్య,సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు) పార్టీ కార్యకర్తలు, అభిమానులు,పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# నేరడిగుంట నుండి మంత్రి జన్మదిన వేడుకలకు భారీగా తరలిన అభిమానులు

అందోల్
ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామం నుండి మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు సందర్భంగా గ్రామ చావిడి నుండి సుమారుగా ఇరవై ఐదు వెహికిల్ తో భారీ కాన్వాయ్ తో జోగిపేట్ పట్టణంలో జరిగే వేడుకల్లో పాల్గొన్నారు.ఈసందర్భంగా మాజీ సర్పంచ్ లు మైలుగుండ్ల చందులత వీరమల్లన్న, దోడ్డోళ్ల కిష్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది అభివృద్ధి పనులు నడుస్తున్న సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ ఫోకస్ పెట్టిన మన



గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేసుకుంటూ మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అందరూ ఆలోచించి మంచి మనిషి మంచి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి పట్లోళ్ల వైద్యనాథ్(రాజు) ని భారీ మెజారిటీతో గెలిపించాలని నేరడిగుంట గ్రామ ప్రజలని కోరారు.ఈరోజు కార్యక్రమంలో భారీగా పాల్గొన్న పార్టీ కేడర్ కి అక్క చెల్లెలకు ధన్యవాదాలు తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సదాశివ పేట
సదాశివపేట మండలం నందికంది, కొనాపూర్ గ్రామాలలో శుక్రవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ కి చెందిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం లో ఆమె పాల్గొన్నారు. నిర్మల జగ్గారెడ్డి రాక సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు నందికంది గ్రామం లో భారీ ర్యాలీ నిర్వహించారు. నందికంది సర్పంచ్ అభ్యర్థి రేచర్ల స్రవంతి విజయ భాస్కర్ రెడ్డి తరపున ఆమె ఇంటింటి కి వెళ్లి తమ అభ్యర్థి ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి



చేశారు. అనంతరం కోనాపూర్ గ్రామం లో సర్పంచ్ అభ్యర్థి చిరంజి దశరథ్ తరపున నిర్మల జగ్గారెడ్డి ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పార్టీ కి చెందిన అభ్యర్థి ని గెలిపిస్తే నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను చూసి ప్రజలు ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిడీసి చైర్మెన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన్న, సదాశివ పేట మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, పిల్లోడి విశ్వనాథ్, అమర్ నాథ్ రెడ్డి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ,బిజేపీ పార్టీ ల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

కోహిర్ కోహీర్ మండలం బిలాల్ పూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ ,బీజేపీ పార్టీ లకు చెందిన నాయకులు మాజి బడంపేట రాచయ్య స్వామి ఆలయ చైర్మన్ రాజు స్వామి బీజేపీ కాంగ్రెస్ కి చెందిన భాస్కర్, తుల్జరామ్,నర్సింలు,సుధాకర్,రాజు,చిట్టి, లక్ష్మణ్, సాంసన్,స్వామి దాస్,నితీష్



కుమార్,రంజిత్,రాజు,బాబు,నాగరాజు,పురుషోత్తం,ధనరాజ్,పోచప్ప,రాజు, వేణు తదితరులు,మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి సర్పంచ్ నర్సింలులి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది....



# దురలవాట్లకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దు

సంగారెడ్డి డిసెంబర్ 5:
బొల్లారం మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు శ్రీ కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి స్థానిక పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా సందేశాన్ని అందించారు. అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పగలనక, రాత్రనక ఎంతో కష్టపడుతూ, అప్పులు చేసి చదివిస్తున్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలని కోరారు. వ్యసనాలు విడనాడాలి: ముఖ్యంగా 12 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సున్న విద్యార్థులు మత్తుపదార్థాలు (మద్యం), డ్రగ్స్ వంటి ప్రమాదకరమైన దురలవాట్లకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. దయచేసి, ఈ వ్యసనాల జోలికి పోవద్దు. ప్రేమ వలలో పడొద్దు: విద్యార్థి దశలో, చదువుకోవాల్సిన ఈ ముఖ్యమైన సమయంలో, ప్రేమ పేరుతో పక్కదారి పట్టి, తమ చదువును, బంగారు భవిష్యత్తును పణంగా పెట్టకూడదు. ఇలాంటి తొందరపాటు నిర్ణయాలు వారి జీవితాలనే కాక, తల్లిదండ్రుల కలలను కూడా ఛిద్రం చేస్తున్నాయి. తల్లిదండ్రుల ఆశ వమ్ము చేయకండి: "మీ తల్లిదండ్రులు మీపై ఎంతో నమ్మకంతో ఉన్నారు. వారి ఆశలు నిరాశ చేయకుండా, చదువుపై దృష్టి పెట్టండి," అని ఆయన విజ్ఞప్తి చేశారు. భావోద్వేగంతో విన్నపం, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించండి. చదువుకొని, మంచి జీవితాన్ని సాధించండి" అంటూ, శ్రీ ఆనంద్ కృష్ణారెడ్డి రెండు చేతులు జోడించి (నమస్కరించి) విద్యార్థులకు విన్నవించుకున్నారు. యువత సరైన మార్గంలో నడవడానికి సమాజం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.

# కానుకుంటలో బీఆర్ఎస్ అభ్యర్థి మద్దతుగా విస్తృత ప్రచారం

సంగారెడ్డి , డిసెంబర్ 5:
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యాదగిరి యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శుక్రవారం గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో భేటీ అవుతూ మాట్లాడిన ఆయన, గత బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు ప్రతి రంగంలో అభివృద్ధి సాధించాయని, పలు సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి నేరుగా ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు.



గ్రామ అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి యాదగిరి యాదవ్ ను గెలిపించి గ్రామానికి మరిన్ని నిధులు, పథకాలు రాబట్టేందుకు అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను కోరారు. ప్రజలు యాదగిరి యాదవును ఆశీర్వదించాలని అన్నారు. వీరుతోపాటు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్,మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాణిక్ యాదవ్, రాజేష్, నక్క వెంకటేష్ గౌడ్, ముద్రిక చారి విశాల్ గౌడ్ భార్గవ్ చారి, నాగులు,వెంకటేష్ ,కాంతారావు, రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 5:
ఈ నెల 8,9 వ తేదీలలో ఫ్యూచర్ సిటీ వేదిక గా జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ ఏర్పాటు పనులను టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబులు గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ జరిగే ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వెయ్యి మందికి పైగా గ్లోబల్ డెలిగేట్స్ , 500 కు పైగా కంపెనీ ప్రతినిధులు హాజరుకానుండటం తో వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు ఉండాలని ఆమె అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో టీఎస్ఐఐసి ఎండి శశాంక్, సీఈ రవి కుమార్, ఈడి పవన్ , పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు , పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు

---

**తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదినాన్ని సందర్భంగా, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర షెఫర్డ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బూరుగడ్డ పుష్ప నాగేష్, అలాగే సంగారెడ్డి జిల్లా బీసీ యువత అధ్యక్షుడు గోరుగంటి రమేష్ కుమార్ హాజరై, మంత్రి తో సాదరంగా భేటీ అయి పలు అంశాలపై చర్చించడం జరిగింది.**



# గీతంలో అంతర్జాతీయ సదస్సు

## -జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధనపై చర్చ

హైదరాబాద్, డిసెంబర్ 5:
భారతదేశంలోని ప్రయోగశాల జంతు శాస్త్రవేత్తల సంఘం (ఎల్ఏఎస్ఏ) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన' పేరిట అంతర్జాతీయ సదస్సును ఈనెల 19–20 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ ప్రీక్లినికల్ సదస్సుకు ముందురోజు, డిసెంబర్ 18న ఒక కార్యశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసిన్, డాక్టర్ ఎం.జె. మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో, ప్రీక్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడానికి, శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక, మానవీయ, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎల్ఏఎస్ఏ సభ్యులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, ప్రీక్లినికల్, అనువాద పరిశోధనలో నిమగ్నమైన పరిశోధకులకు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వినూత్న పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడంతో పాటు ఇటీవలి శాస్త్రీయ పురోగతులను వెల్లడిస్తుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే కీలకమైన అంశాలను అందిస్తుందని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, ప్రోత్సహించడమే గాక, వారి మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిపుణులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు, సాంకేతిక ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు, పోస్టర్ల ప్రదర్శన ఉంటాయని తెలియజేశారు. ముందుగా నిర్వహించే కార్యశాల, ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కిట్ లభిస్తుందన్నారు. ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం కింద పరిమిత సంఖ్యలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మౌఖిక ప్రదర్శనలకు ఆరు, పోస్టర్ల ప్రదర్శనకు 12 అవార్డులను ఇచ్చి సత్కరిస్తామన్నారు. మరిన్ని వివరాలు, పేర్ల నమోదు కోసం www.lasacon2025vizag.com, or www.lasaindia.com. వెబ్ సైట్లను సందర్శించాలని సూచించారు.

# గ్రామాల అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌నే గెలిపించాలి

**-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే పేదలకు నిజమైన సంక్షేమం ప్రారంభమయ్యింది**
**-బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో పేదలకు చేసింది ఏమీ లేదు**
**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



నల్లగొండ, డిసెంబర్ 5:
తిప్పర్తి, జొన్నలగడ్డ గూడెంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు మంత్రి ప్రచారం లో భాగంగా రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమట్ రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే, నాసిరకం బతుకమ్మ చీరలతో మహిళలను అవమానించింది బీఆర్ఎస్ పార్టీ, సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎన్నికలు ముగిసిన వెంటనే అన్ని గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుంది అని అన్నారు.

# హెల్త్ సెంటర్ ను కార్పొరేటర్ ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, డిసెంబర్ 5:
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లోని బృందావన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మోబి ల్యాబ్ హెల్త్ సెంటర్ ను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో రాందేవ్ రావు హాస్పిటల్ సీఈవో యోబ్ ,నాయకులు నాయి నేనీ చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానం బాధాకరం

## -బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

మిర్యాలగూడ, డిసెంబర్ 5:
సాయి ఈశ్వర చారి మరణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించాలి. బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ, హైదరాబాదులో పెట్రోల్ పోసుకొని సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానం చేసుకోవడం చాలా బాధాకరమైన సంఘటన అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. సాయి ఈశ్వర చారి చిత్రపటానికి అమరవీరుల స్థూపం వద్ద బీసీ ఐకాస ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ, బీసీలు హక్కుల కోసం ఉద్యమించాలి కానీ మనస్తాపం చెంది, ఈ విధంగా ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదన్నారు. యువత సమాజానికి ఎంతో అవసరమన్నారు. సాయి ఈశ్వర చారి మృతికి బిజెపి కాంగ్రెస్ పార్టీలే బాధ్యత వహించాలి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయాలి. ముమ్మాటికీ ఇది కాంగ్రెస్, బిజెపిలు చేసిన హత్యే. కాంగ్రెస్ బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులు ఎమ్మెల్యే, ఎంపీలు మీ పదవులకు రాజీనామా చేయాలి. సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం చేయాలి. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత, దోనేటి అశోక్, చిత్రం ఉమ ఈశ్వర చారి, రమేష్, ప్రభంజన్, మధు, నరేష్, రాంబాబు, శ్రీనివాస్, లక్ష్మణ్, హరీష్, శివ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డ్ సిబ్బందికి క్రీడా పోటీలు

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 05
సంగారెడ్డి జిల్లా హోంగార్డ్ రైసింగ్ డే, డిసెంబర్ -6 ను పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు హోంగార్డ్ సిబ్బందికి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో క్రికెట్, వాలీబాల్, టాగ్ ఆఫ్ వార్, 100-మీటర్స్ రన్, మ్యూజికల్ చైర్, స్పూన్ బాల్ గేమ్ వంటి ఆటలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. హోంగార్డ్ పోలీసు శాఖలో అంతర్ భాగమేనని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం అన్నారు. హోంగార్డ్ రైసింగ్ డే డిసెంబర్ 6 ను పురస్కరించుకొని, జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని, సిబ్బంది క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, ఆకట్టుకున్నారని అన్నారు.



క్రీడలు మానసిక ప్రశాంతతకు, ఒత్తిడిని దూరంచేసి, శారీరక దృఢత్వం, సేవాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విధి నిర్వహణలో శ్రద్ధ, క్రమశిక్షణ, సమన్వయం పెంపుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఆర్ ఐ అడ్మిన్ రామారావ్, ఆర్ఐ హోంగార్డ్స్ డానియెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

---



**పశుసంవర్ధక, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా సంగారెడ్డిలో కలిసిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టిపీసీసీ జనరల్ సెక్రటరీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ తోపాజీ అనంతకృష్ణ.**

అక్షర విజేత



# రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న అభినవ కృష్ణార్జునులు చంద్రబాబు.. పవన్ కల్యాణ్ : ప్రత్తిపాటి

**- గత పాలకుల విషరాజకీయాలు.. విధ్వంసంతో భ్రష్టుపట్టిన రాష్ట్ర విద్యావ్యవస్థను లోకేశ్ అతి తక్కువ సమయంలో చక్కదిద్ది.. పేద విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోధనను అందిస్తున్నారు.**

**- మెగాపీటీఎం గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించడం మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనం.- నియోజకవర్గ పాఠశాలల సమస్యల పరిష్కారంపై ఉపముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలి.**

**- రాజకీయాల్లోకి రాకముందు పవన్ కల్యాణ్ అభిమానిగా సుస్వాగతం సినిమా చూసి, ఆయనతో సినిమాచేయాలని వెళ్లి కలిస్తే వెంటనే ఓకే అన్నారు.**

**- పవన్ కల్యాణ్  రాకతో చిలకలూరిపేట ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది.- పాఠశాలకు లైబ్రరీ, కంప్యూటర్లు అందిస్తానన్న ఉపముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రత్తిపాటి.**

**- పవన్ కల్యాణ్ సూచనతో ప్రభుత్వ సహకారంతో పాఠశాలకు ఆటస్థలం కేటాయింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి, విద్యార్థుల కోరిక నెరవేరుస్తానన్న ప్రత్తిపాటి.**

**-మెగా పీటీఎంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి. - ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. విద్యార్థులు, ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలలోనే భోజనం చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**




చిలకలూరిపేట, డిసెంబర్ 5:
కోట్లాది అభిమానుల గుండె గుడిలో కొలువైన కథానాయకుడు, క్రమశిక్షణ, రుజువర్తన, అంకితభావం కలగలసిన  ఆత్మీయుడు, రాజకీయ నాయకుడు ఉపముఖ్యమంత్రి  పవన్ కల్యాణ్ అని, ఆత్మగౌరవం.. ఆత్మవిశ్వాసం... ఆత్మీయత..అభిమానాల కలబోత ..అహంకారం ఏమాత్రం లేని వ్యక్తిత్వం ఆయన సొంతమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇప్పుడు విద్యాభ్యాసం పూర్తిచేసుకునే ప్రతి విద్యార్థికి భవిష్యత్ లో వారికోసం ఉద్యోగాలు ఎదురుచూసేలా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారికి మోదీ సహాయసహకారాలు ఉండటం రాష్ట్రప్రజల అదృష్టమని ప్రత్తిపాటి పేర్కొన్నారు.
 చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం 3.0 (ఉపాధ్యాయులు..తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం) లో ప్రత్తిపాటి మాట్లాడారు. మెగాపీటీఎం 1.0 డిసెంబర్ 7, 2024న జరిగిందని, 2.0 జూలై 05, 2025న నిర్వహించుకున్నామని, ఇప్పుడు జరుపుకుంటున్న 3.0 విద్యావ్యవస్థలో సరికొత్త మార్పులు తీసుకురానుందని ప్రత్తిపాటిచెప్పారు. ఈ పీటీఎం కార్యక్రమం గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకోవడం విద్యాశాఖ మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనమన్నారు.  పవన్ కల్యాణ్ రాకకోసం చిలకలూరిపేట ప్రజానీకం ఎప్పటినుంచో ఆసక్తిగా ఎదురు చూస్తోందని, ఆయన రాకతో ప్రజల కలలు నెరవేరాయన్నారు. బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్య సాధనలో భాగంగా రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పవన్ కల్యాణ్ విశేష కృషి చేస్తున్నారని, పల్లెపండుగ కార్యక్రమంతో ప్రభుత్వ సేవలు, పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహానాయకుడు పవన్ కల్యాణ్ అని ప్రత్తిపాటి చెప్పారు.  స్వర్ణాంధ్ర సాధనకోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కుడిభుజంలా అండగా నిలుస్తున్నారని, వారిద్దరూ రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న అభినవ కృష్ణార్జునులని ప్రత్తిపాటి కొనియాడారు.

**పీటీఎంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్ని లోకేశ్ విద్యారంగ ప్రగతిలో భాగస్వాముల్ని చేశారు**

విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా మంత్రి లోకేశ్.. గత పాలకుల నిర్లక్ష్యం..విధ్వంసానికి గురై భ్రష్టుపట్టిపోయిన రాష్ట్ర విద్యారంగాన్ని చక్కదిద్ది పూర్వవైభవం తీసుకొచ్చా రని  ప్రత్తిపాటి చెప్పారు. నేటి విద్యార్థులు రేపు



ఉన్నత స్థానాల్లో నిలిచేలా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు తీసిపోని విధంగా విద్యాభ్యాసం అందేలా చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో విద్యావ్యవస్థపై గొప్ప నమ్మకం కలిగించి, విద్యారంగ ప్రగతిలో వారిని భాగస్వామ్యుల్ని చేశారన్నారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసేలా .. తమ బిడ్డల భవిష్యత్ పై వారు ఆందోళన చెందకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. మంత్రి లోకేశ్ లకే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగంతో పాటు.. రాష్ట్రంలోని అన్ని రంగాలు దేశం గర్వించే స్థాయిలో వృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ల నాయకత్వం ఏపీకి ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తిచేసుకునే నాటికి వారికోసం ఉద్యోగాలే ఎదురు చూసే పరిస్థితి కూటమిప్రభుత్వం వల్లే ఉంటుందన్నారు.



**ఐఏఎస్ కృష్ణ తేజ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నారు..**

పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.కృష్ణతేజ ఈ ప్రాంతవాసేనని, ఆయన సాధారణ పాఠశాలలో చదివి ఐఏఎస్ అవ్వడం నిజంగా చిలకలూరిపేట ప్రజలకు గర్వకారణమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. కృష్ణతేజ పూర్వీకులు వందలకోట్ల ఆస్తుల్ని ప్రజలకోసం ఉదారంగా త్యాగం చేశారని, అలాంటి గొప్ప కుటుంబం నుంచి వచ్చిన అధికారి.. నియోజకవర్గ అభివృద్ధికి తగిన సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు.  ఈ నియోజకవర్గం నుంచి భాస్కరుడు, ముద్దనపల్లి సాంబశివరావు, కృష్ణతేజ లు ఐఏఎస్ లు సాధించడం.. మాకెంతో గర్వకారణమన్నారు.

**పవన్ కల్యాణ్ సినిమాచూసి, ఆయనతో సినిమా చేయాలని నిర్ణయించుకున్నా**

రాజకీయాల్లోకి రాకముందు పవన్ కల్యాణ్ అభిమానిగా 1998లో సుస్వాగతం సినిమా ప్రివ్యూ షో చూసిన తాను.. ఆ ఉత్సాహంతో నిర్మాతగా పవన్ తో సినిమా తీయాలని భావించి వెళ్లి ఆయన్ని కలిసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. దర్శకుడు భీమినేని శ్రీనివాసరావు, తాను వెళ్లి పవన్ కలిసి మా ఆలోచన చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారని..ఈ విషయం ఇప్పటివరకు చిలకలూరిపేట వాసులకు కూడా తెలియదని ప్రత్తిపాటి తెలిపారు.

**గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందిస్తానన్న పవన్ గొప్ప మనసుకు ప్రత్యేక ధన్యవాదాలు**

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ చిన్నారుల భవిష్యత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని. పిల్లల్లోని బెరుకు, ఆందోళన తొలగిపోయి.. వారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రేమగా, స్నేహంతో మెలగాలన్న ఆలోచనతోనే మంత్రి లోకేశ్ పీటీఎం





కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. గత ప్రభుత్వంలో ఏనాడైనా ఇలాంటి కార్యక్రమం జరిగిందా అని ప్రత్తిపాటి విద్యార్థుల్ని.. తల్లిదండ్రుల్ని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇలాంటి ఆలోచన గతపాలకులు చేయలేదని, వారికి అసలు అలాంటి పరిణితే లేదన్నారు. తమ పిల్లల భవిష్యత్ ఎలా ఉండనుందో తల్లిదండ్రులు పాఠశాల విద్యాభ్యాసంలోనే వారిపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన వాటిని పవన్ కల్యాణ్ కు తెలియచేశానన్న ప్రత్తిపాటి.. పిల్లలకోసం మంచి గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందచేస్తానన్న ఆయన గొప్ప మనసుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఉపముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రభుత్వ సహకారంతో పాఠశాలకు అవసరమైన ఆటస్థలం కేటాయింపునకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. సభా కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రత్తిపాటి.. విద్యార్థులు. ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలలోనే భోజనం చేశారు.

---

## సూర్యం అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే





మిర్యాలగూడ, డిసెంబర్ 5: (
మండలంలోని లక్ష్మీపురం బైండ్ల సామాజిక వర్గానికి చెందిన సురేపల్లి సూర్యం తండ్రి సైదులు అకాల మరణం చెందడంతో, వారి కుటుంబాన్ని పరామర్శించి చిఅంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈశ్వర బంధం పథకం కింద 150 మందికి భోజనాలు సరఫరా చేశారు. తదనంతరం గతవారం చనిపోయిన సప్పరి జానకిరాముల కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి దేవేందర్ రెడ్డి, గ్రామస్తులు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘంటసాల జయంతి సందర్భంగా నిర్వహించిన పాటల పోటీలు

**- ద్వితీయ బహుమతి గెలుచుకున్న మిర్యాలగూడ గాయని**



మిర్యాలగూడ, డిసెంబర్ 5:
ఘంటసాల జయంతి సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో, శ్రీ రాగ సుధా కళా పరిషత్ పిడుగు రాళ్ల లో, ఘంటసాల జయంతి సందర్భంగా నిర్వహించిన పాటల పోటీలలో, మిర్యాలగూడకు చెందిన వై.మైథిలి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. సుఖ దుఃఖాలు చిత్రంలోని, ఇది మల్లెల వేళయని ఇది వెన్నెల మాసమని పాటకు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ కళావేదిక నిర్వాహకులు జె.శ్రీనివాసచారి, ఏలె సత్యనారాయణ, కందుకూరి సుదర్శన్, డా.సత్యనారాయ చారి, కె.మురళీధర్, గుంటోజు సత్యనారాయణ చారి, ఆర్.వి ప్రతాప్, మిర్యాలగూడ గాయనీ గాయకులు అభినందనలు తెలిపారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా సహకరించాలి

**-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి.**

**-జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ప్రతినిధి.**



 మెట్ పల్లి  ప్రతినిధి, డిసెంబర్ 5: ( : పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని,ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ పరంగా కావలసిన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ అన్నారు.మెట్ పల్లి,ఇబ్రహీంపట్నం,మేడిపల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ శుక్రవారం పరిశీలించి,భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు.అలాగే పోలింగ్ కేంద్రాల దగ్గర ప్రహరీ గోడ,కరెంట్, వాటర్ మొదలగునవి ముందస్తు అవసరాలు అక్కడ ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈసందర్భంగా ఎస్ పి అశోక్ కుమార్ మాట్లాడుతూ... మొదటి విడత సర్పంచ్  ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోల

## బొమ్మ రెడ్డి గూడెం గ్రామంలో ఘనంగా మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి ,  డిసెంబర్ 5:
చాటకూర్ మండలంలోని బొమ్మ రెడ్డి గూడెం గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు అనంతరం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి బొమ్మ రెడ్డి గూడెం గ్రామస్తులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమక్షంలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ..

## తెలంగాణలో అధికారం రాబోయేది బీజేపీ అధికారమే

**-జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి**

నల్గొండ,  డిసెంబర్ 5:
చిట్యాల మండలంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా, భారతీయ జనతా పార్టీ పతాకం కింద భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రిటైర్డ్ ఎంఈఓతో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు  కార్యకర్తలు బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో, భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయం. తెలంగాణలో అధికారం రాబోయేది బీజేపీకే, దేశంలో మోడీ సర్కార్ కొనసాగుతున్నట్లే, తెలంగాణలో కూడా మోడీ సర్కార్ స్థాపన సమయం వచ్చింది. చిట్యాల జరిగిన ఈ భారీ చేరికలు, బీజేపీ బలం మరింతగా పెంచాయని ఆయన అన్నారు.



అక్షర విజేత



# పుష్ప-2 విడుదలకు ఏడాది

### ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్

### విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు.

'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## రాంగోపాల్ వర్మ హీరోగా 'షో మ్యాన్'...

### -విలన్ గా సుమన్ -షో మ్యాన్' చిత్రంలో టైటిల్ రోల్ పోషిస్తున్న ఆర్జీవీ
### -ప్రతినాయకుడి పాత్రలో సీనియర్ నటుడు సుమన్ -గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమా
### -సంక్రాంతికి ట్రైలర్ విడుదల చేయనున్నట్లు నిర్మాత వెల్లడి




విలక్షణ దర్శకుడు రాంగోపాల్ వర్మ ఇప్పుడు నటుడిగా పూర్తిస్థాయి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఆయన హీరోగా నటిస్తున్న చిత్రానికి 'షో మ్యాన్' అనే పేరు ఖరారు చేశారు. 'మ్యాడ్ మాన్ స్టర్' అనేది ఈ సినిమాకు ట్యాగ్‌లైన్. ఈ చిత్రంలో సీనియర్ నటుడు సుమన్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తుండటం గమనార్హం. గతంలో రజినీకాంత్ 'శివాజీ' చిత్రంలో సుమన్ పోషించిన విలన్ పాత్ర ఎంతగా ఆకట్టుకుందో తెలిసిందే.'నూతన్' అనే నూతన దర్శకుడు ఈ సినిమాతో పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఆర్జీవీతో గతంలో 'ఐస్ క్రీమ్-1, ఐస్ క్రీమ్-2' వంటి చిత్రాలు నిర్మించిన తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమవరం టాకీస్ పతాకంపై ఓ




ప్రముఖ కార్పొరేట్ సంస్థతో కలిసి ఆయన ఈ



చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాంగోపాల్ వర్మకు అత్యంత ఇష్టమైన గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ చిత్రం షూటింగ్ నిరాడంబరంగా ప్రారంభమైంది. రాబోయే సంక్రాంతి పండుగకు సినిమా ట్రైలర్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ తెలిపారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే కూడా దర్శకుడు నూతన్ అందిస్తున్నారు.

## జపాన్‌లో బాహుబలి ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాస్







పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మరోసారి తన క్రేజ్‌ను విదేశాల్లో నిరూపించాడు. జపాన్‌లో జరిగిన 'బాహుబలి: ది ఎపిక్' ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన ప్రభాస్, అక్కడ అభిమానులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో ఇప్పుడు దుమ్ము రేపుతున్నాయి. ఈ ఫోటోలలో ప్రభాస్ కనిపించిన కొత్త లుక్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటివరకు చూడని స్టైలిష్ అవతారంలో కనిపించిన డార్లింగ్, జపాన్ అభిమానులను మాత్రమే కాదు, ఇండియన్ సినీ లవర్స్‌ని కూడా షాక్‌కి గురి చేశారు. ప్రభాస్ తాజా లుక్ చూసిన అభిమానులు.. ఈ లుక్ స్పిరిట్‌ది అయి ఉంటుందేమో అని అంటున్నారు. జపాన్ ఫ్యాన్స్‌తో ప్రభాస్ ఆప్యాయంగా మాట్లాడిన వీడియోలు, ఫోటోలు జపనీస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో మరోసారి 'బాహుబలి' మేనియా కనిపిస్తోంది. ఇటీవల బాహుబలి ది ఎపిక్ చిత్రం ఇండియాలో విడుదలై మంచి టాక్ అందుకుది. బాహుబలి రెండు పార్ట్‌లని ఒక పార్ట్‌గా చేసి బాహుబలి ది ఎపిక్ పేరుతో విడుదల చేశారు. ఇక ఇదిలా ఉంటే ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ పాన్-ఇండియా ప్రాజెక్టుల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే ప్రారంభమైంది. ఆర్మీ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం ప్రభాస్ కొత్త లుక్ ట్రై చేస్తున్నాడనే ప్రచారం వినిపిస్తోంది.మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ఇటీవలే మొదలైంది. సందీప్ వంగా సినిమా కోసం ప్రభాస్ మరింత రగ్గడ్, ఇ÷-టనెన్స్ లుక్‌లో కనిపిస్తున్నాడా? అంటూ అభిమానులు అనుమానిస్తున్నారు.ప్రభాస్ కొత్త ఫోటోలు షేర్ అయిన కొన్ని గంటల్లోనే వేలాది లైక్స్, రీట్వీట్లతో రచ్చ చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఈ లుక్‌ను చూసి మైమరిచిపోతున్నారు.

## 'అమరకావ్యం'గా తెలుగులోకి ధనుశ్ సినిమా..

### -ఆకట్టుకుంటున్న ట్రైలర్




కోలీవుడ్ స్టార్ హీరో ధనుశ్, బాలీవుడ్ నటి కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'తేరే ఇష్క్ మై' చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ తెరకెక్కించిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ధనుశ్, కృతి సనన్ నటన, పాత్రల మధ్య ఉన్న భావోద్వేగాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. దీనికి ఏ.ఆర్. రెహమాన్ అందించిన సంగీతం కూడా తోడవడంతో సినిమా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది.ఇప్పటికే థియేటర్లలో ఉన్న ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచుతూ, తాజాగా విడుదలైన తెలుగు ట్రైలర్ సోషల్ మీడియాలో హల్?చల్ చేస్తోంది. ప్రేమ, విరహం, బాధ వంటి భావాలను ట్రైలర్‌లో ఎంతో లోతుగా చూపించారు. కథలోని ఎమోషనల్ డెప్త్‌ను తెలియజేస్తూ, సినిమాపై తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రేమకథలను తనదైన శైలిలో తెరకెక్కించడంలో దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రశంసలు వస్తున్నాయి.

గుల్షన్ కుమార్, టి-సిరీస్, కలర్ ఎల్లో సంయుక్తంగా సమర్పించిన ఈ చిత్రాన్ని ఆనంద్ ఎల్. రాయ్, హిమాన్షు శర్మ, భూషణ్ కుమార్ నిర్మించారు. హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథ అందించారు. నవంబర్ 28న హిందీ, తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది.

## విజయవాడలో శివ రాజ్ కుమార్..

### చంద్రబాబు బయోపిక్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు



భవిష్యత్తులో వచ్చే అవకాశాలను అప్పుడు చూస్తానని వ్యాఖ్య

ప్రముఖ కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ విజయవాడలో పర్యటించారు. తన అర్ధాంగి గీతతో కలిసి తొలిసారిగా ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. టాలీవుడ్ నుంచి తనకు ఇప్పటికే రెండు, మూడు సినిమా ఆఫర్లు వచ్చాయని, అయితే ఇంకా ఏ ప్రాజెక్టుకు సైన్ చేయలేదని స్పష్టం చేశారు. శివ రాజ్ కుమార్ ప్రస్తుతం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సీపీఎంఎల్ నాయకుడు గుమ్మడి నర్సయ్య జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో శివ రాజ్ కుమార్ అచ్చం గుమ్మడి నర్సయ్యలా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ లుక్ సినిమాపై అంచనాలను పెంచుతోంది.

ఈ సందర్భంగా, "భవిష్యత్తులో మంచి దర్శకుడు వస్తే చంద్రబాబు బయోపిక్‌లో నటిస్తారా?" అని విలేకరులు అడగ్గా, ఆయన ఆసక్తికరంగా స్పందించారు. ఒక బయోపిక్‌లో నటించడం ఇదే తొలిసారని, భవిష్యత్తులో వచ్చే అవకాశాలను అప్పుడు చూస్తానని బదులిచ్చారు. తెలుగు సినిమాలను మన దేశంలో కంటే ఎన్నారైలు ఎక్కువగా ఆదరిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు